క్లుప్తంగా

యథేచ్ఛగా మాంసం, చేపల విక్రయాలు


చేపల మార్కెట్‌లో వ్యాపారులను నిలదీస్తున్న స్థానికులు

ఎంవీపీకాలనీ: ఎంవీపీ కాలనీలోని పలు చోట్ల మాంసం, చేపల విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మాంసం, చేపల విక్రయాలపై నిషేధం ఉన్నప్పటికీ వ్యాపారులు ఖాతరు చేయలేదు. ఎంవీపీ కాలనీ సర్కిల్, చేపల మార్కెట్‌లో వ్యాపారులు ఆదివారం ఉదయం నుంచి పెద్ద ఎత్తున విక్రయాలు నిర్వహించారు. రోజు మాదిరిగానే భారీ స్థాయిలో చేపలు, మాంసం ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించి అమ్మకాలు జరిపారు. ఈ క్రమంలో వినియోగదారులు స్థానిక సానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు జోన్–3 వెటర్నరీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు వచ్చి వ్యాపార లావాదేవీలు మూసేయాలని సూచించి వెళ్లిపోయారు. కొన్ని ఉత్పత్తులపై ఫినాయిల్ సైతం జల్లారు. అయితే వారు వెళ్లిపోయిన తర్వాత కూడా కొందరు వ్యాపారులు తిరిగి వ్యాపార లావాదేవీలు నిర్వహించినట్లు పలువురు పేర్కొన్నారు. దీంతో పాటు 17వ వార్డు రామలక్ష్మి అపార్ట్‌మెంట్స్ కూడలి, అప్పుఘర్ కూడలి, వెంకోజీపాలెం ప్రాంతాల్లో కూడా మాంసం విక్రయాలు యథేచ్ఛగా జరిగాయి.

మిషన్ వాత్సల్య పోస్టులకు 55 దరఖాస్తులు

ఎంవీపీ కాలనీ : జిల్లా మహిళ, శిశు సంక్షేమం, సాధికారత శాఖ పరిధిలోని మిషన్ వాత్సల్య పథకంలో ఖాళీగా ఉన్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పోస్టులకు 55 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల ఆ శాఖ కార్యాలయం ప్రొటక్షన్ ఆఫీసర్, డాక్టర్ (పార్ట్‌టైం), ఆయా పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 18వ తేదీతో దరఖాస్తు గడువు ముగియగా మూడు పోస్టులకు కలిపి 55 దరఖాస్తులు వచ్చినట్లు ఆ శాఖ పీడీ జయదేవి వెల్లడించారు. ప్రొటక్షన్ ఆఫీసర్ పోస్టుకు 42 మంది, డాక్టర్ పోస్టుకు 2, ఆయా పోస్టుకు 11 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. అర్హతలు ఆధారంగా దరఖాస్తులను 1:10 నిష్పత్తిలో షార్ట్‌లిస్ట్ చేయనున్నట్లు తెలిపారు. మరో వారంలో అర్హులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

టీవీ దొంగిలించిన ఇద్దరికి రిమాండ్

ఆరిలోవ : ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో దొంగతనానికి గురైన టీవీ లభ్యమైంది. దొంగతనం చేసిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని టీవీ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జీవీఎంసీ 11వ వార్డు పరిధి పార్వతీనగర్‌లో నివసిస్తున్న బి.సంతోష్‌కుమార్ కుటుంబంతో ఈ నెల 14న ఉదయం సంక్రాంతికి సొంత ఊరు బొబ్బిలి వెళ్లారు. ఈ నెల 18న ఇంటి యజమాని ఫోన్ చేసి తలుపులు తాళాలు తీసి ఉన్నాయని, ఇంట్లో దొంగలు పడినట్లు ఉందంటూ తెలియజేశారు. దీంతో అదే రోజు ఆయన బొబ్బిలి నుంచి పార్వతీనగర్ చేరుకున్నారు. ఇంట్లో పరిశీలించగా 32 ఇంచీల టీవీ కనిపించకపోవడంతో దొంగలు టీవీ పట్టుకుపోయారని ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇంటి సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించి ఆదర్శనగర్‌కు చెందిన కె.గోవిందరాజు, గాంధీనగర్‌కు చెందిన పి.రఘుతోపాటు మరో బాలుడు ఇంట్లో దొంగతనానికి పాల్పడి టీవీ పట్టుకుపోయినట్లు గుర్తించారు. దీంతో రెండు రోజుల క్రితం వారిని క్రైం ఎస్‌ఐ ఎ.హరికృష్ణ, సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి టీవీ స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా కేసు ఛేదించిన ఆరిలోవ క్రైం పోలీసులను క్రైం డీసీపీ లతా మాధురి, అదనపు ఏడీసీపీ మోహనరావు, జోన్ – 1 ఏసీపీ వెంకటరావు అభినందించారు.

మది నిండా.. మువ్వన్నెల జెండా




సీఐడీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న అడిషనల్ ఎస్పీ ప్రేమ్‌కాజల్


కేంద్ర కారాగారంలో జెండా ఆవిష్కరిస్తున్న సూపరింటెండెంట్ మహేష్‌బాబు


విశాలాక్షినగర్‌లో సీనియర్ రిటైర్డ్ పోలీసులకు సన్మానం చేస్తున్న సభ్యులు


ప్రభుత్వ బాలుర గృహంలో జెండా ఆవిష్కరిస్తున్న సూపరింటెండెంట్ వీరయ్య


తోటగరువు హైస్కూల్లో జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రామలక్ష్మి

మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రాజ్యాంగ స్ఫూర్తిని మది నిండా నింపుకుని అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, విద్యా సంస్థలు, బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థల వద్ద గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.


అంబేడ్కర్ కాలనీలో వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకుడు మొల్లి అప్పారావు, తదితరులు


గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జేడీస్ శివప్రసాద్ తదితరులు


విశాఖ వ్యాలీ స్కూల్లో గౌరవ వందన స్వీకరిస్తున్న ఆశిష్ విశ్వకర్మ, డాక్టర్ ఈశ్వరీ ప్రభాకర్


జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న విశ్వనాథన్


ఇగ్నోలో వేడుకల్లో డైరెక్టర్ గోనిపాటి ధర్మారావు, తదితరులు

ఆరిలోవ: విశాఖ కేంద్ర కారాగారంలో పర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు జెండా ఆవిష్కరించారు. జైల్లో వృత్తిరీత్యా ప్రతిభ కనబరిచిన 37 మంది వార్డర్లకు ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం జైల్ లోపల ఖైదీలకు గణతంత్ర దినోత్సవం ప్రాధాన్యత గురించి వివరించారు.

సీఐడీ కార్యాలయంలో..

జీవీఎంసీ 13వ వార్డు పరిధి పైనాపిల్ కాలనీలోని ప్రాంతీయ సీఐడీ కార్యాలయ ఆవరణలో సీఐడీ అడిషనల్ ఎస్పీ జి.ప్రేమ్‌కాజల్ జాతీయ జెండా ఆవిష్కరించి అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీలు ఎం.ఎన్. భూపాల్, కె.కుమార్‌స్వామి పాల్గొన్నారు.

త్రివర్ణ పతాక రెపరెపలు..

తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి జెండా ఆవిష్కరించారు. పెదగదిలి, తోటగరువు, ఎస్‌ఐజీనగర్, ఇందిరాగాంధీనగర్, సంజీవినగర్, జోడుగుళ్లపాలెం, అంబేడ్కర్‌నగర్, ఆపరేషన్ కాలనీ, సంతపాలెం, చినగదిలి, శ్రీకృష్ణాపురం, రామకృష్ణాపురం, పైనాపిల్‌కాలనీ ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుతో కలిసి జాతీయ జెండాలు ఆవిష్కరించారు. విశాఖ వ్యాలీ స్కూల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరీ ప్రభాకర్, విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు, పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో జేడీ డాక్టర్ రామకృష్ణ జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ మల్లేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. విశాలాక్షినగర్‌లో రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు.

సీతమ్మధార : ఆశీలమెట్ట అశోక్‌నగర్‌లో గల జీవీఎంసీ జోన్ – 3 కార్యాలయం ఆవరణలో జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో జోన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆఫీసర్స్ క్లబ్‌లో..

బీచ్‌రోడ్డు: సిరిపురంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పాల్గొని జెండా వందనం చేశారు. ఉత్తమ సేవలందించిన సిబ్బందిని అభినందించారు. ప్రభుత్వ మానసిక ఆస్పత్రిలో సూపరింటెండెంట్ రామిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. ఉత్తమ సేవలందించిన సిబ్బందిని అభినందించారు.

ఐఐపీఈలో.. : విశాఖ విద్య: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ)లో డైరెక్టర్ ప్రొఫెసర్ శాలివాహన్ జెండా ఎగురవేశారు. రిజిస్ట్రార్ రామ్ ఫాల్ ద్వివేదీ, ప్రొఫెసర్ కె. విజయకుమార్, డీన్ (ఆర్ అండ్ డీ), ప్రొఫెసర్ రవికుమార్ సోన్వానీ, ప్రొఫెసర్ నీలాంజన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి గీతాల పోటీ..

మద్దిలపాలెం: సంస్కార భారతి ఆధ్వర్యంలో భరత మాత పూజా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ కృష్ణ మందిర్‌లో దేశభక్తి గీతాల బృంద గాన పోటీలు నిర్వహించారు. పలు పాఠశాలలకు చెందిన 24 బృందాలు పాల్గొనగా విజేతలకు కళాభారతి కార్యదర్శి డాక్టర్ గుమ్ములూరి రాంబాబు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ కమాండర్ పి. కృష్ణమోహన్, సంస్కార భారతి కార్యవర్గ సభ్యులు వి. శేఖర్, శారదా సుబ్రహ్మణ్యం, రమ, జగన్నాథరావు,హేమంత్, ఆదిత్య రామ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ వ్యాలీ పాఠశాలలో..

ఆరిలోవ: విశాఖ వ్యాలీ పాఠశాలలో సీఆర్‌పీఫ్ 234 బీఎన్ కమాండెంట్ ఆశిష్ విశ్వకర్మ, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరీ ప్రభాకర్ జెండా ఎగురవేశారు. అనంతరం ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. పాఠశాలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం: జీవీఎంసీ 16వ వార్డు ఇసుకతోట అంబేద్కర్ కాలనీలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మొల్లి అప్పారావు జెండా ఎగురవేశారు. సంఘం అధ్యక్షుడు రమేష్, గౌరవ అధ్యక్షుడు బొత్స లక్ష్మణరావు, నర్సింగరావు, అప్పారావు, వెంకటేష్, సంఘం మహిళలు, వార్డు అధ్యక్షుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డాక్టర్ వీఎస్ కృష్ణా కళాశాలలో..

డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు జెండా ఎగురవేసి ఎన్‌సీసీ క్యాడెట్ల వందనం స్వీకరించారు. అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుజాత జెండా ఎగురవేశారు. ఎన్‌సీసీ విద్యార్థుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

మహారాణిపేట : సిరిపురం వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల వల్లే స్వాతంత్ర్యం లభించిందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజినీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజినీర్ బలరామ రాజు, ఇన్‌చార్జి డీఎఫ్‌వో సుజాత శివానీ, ఎస్టేట్ అధికారి దయానిధి, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, ముఖ్య ప్రణాళికాధికారి శిల్ప, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీ : ఎంవీపీ కాలనీలోని సంక్షేమ భవన్‌లో డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ రామారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యపద్మ, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి తదితరులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం విశిష్టతను తెలియజేశారు.

- ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. డైరెక్టర్ డాక్టర్ గోనిపాటి ధర్మారావు జెండా ఆవిష్కరించారు. మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రాజారావు, ఉద్యోగులు పాల్గొన్నారు.
- ఎంవీపీ కాలనీ సెక్టార్ – 8లోని సత్యసాయి స్కూల్‌లో, 19వ వార్డు వాసవానిపాలెంలోని జీవీఎంసీ మత్స్యకార పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ ద్వారకానగర్ క్లబ్ గవర్నర్ రవికుమార్ విజేతలకు బహుమతులు అందజేశారు. క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ పేర్ల భాస్కరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవేణి పాల్గొన్నారు.
- విశాఖపట్నం పోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయీస్ సెక్టార్ – 6 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంవీపీ కాలనీలోని ఏబీసీ పార్కులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు పరశురాం, కార్యదర్శి లక్ష్మణరావు, కమిటీ ప్రతినిధులు రాము, అప్పలరాజు పాల్గొన్నారు.


శ్రీ కృష్ణ మందిర్‌లో విజేతలకు బహుమతులు అందిస్తున్న గుమ్ములూరి రాంబాబు


ఆఫీసర్స్ క్లబ్‌లో మాట్లాడుతున్న జేసీ మయూర్ అశోక్


కృష్ణా డిగ్రీ కళాశాలలో జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ విజయబాబు


కృష్ణా జూనియర్ కళాశాలలో విద్యార్థుల విన్యాసాలు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

దేశాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములవ్వాలి


లా కాలేజీలో పతాకావిష్కరణలో ప్రిన్సిపాల్ ఆచార్య సీతామాణిక్యం, తదితరులు


మాట్లాడుతున్న వీసీ శశిభూషణరావు

విశాఖ విద్య : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గణతంత్ర దినోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వీసీ ఆచార్య జి.శశిభూషణరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ఆలోచనలతో దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపే బాధ్యత యువతపైనే ఉందన్నారు. ముందుగా ఏయూ పరిపాలన భవనం వద్ద ఉన్న మహాత్మా గాంధీ, బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు, లా కళాశాల ప్రాంగణంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏయూ బాస్కెట్ బాల్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు వీసీ బహుమతులు అందించారు.

- వర్సిటీ లా కాలేజీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవాల్లో ప్రిన్సిపాల్ ఆచార్య సీతామాణిక్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాజ్యాంగ స్ఫూర్తితో సమాజాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు.

ఘనంగా క్యాప్స్ మూడో వార్షికోత్సవం

మద్దిలపాలెం : క్యాప్స్ మూడో వార్షికోత్సవం కళాభారతిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా డ్యాన్స్ కాంపిటీషన్ నిర్వహించారు. జూనియర్, సబ్ జూనియర్, సీనియర్, సోలో, గ్రూప్‌ల కేటగిరిలో పోటీలు నిర్వహించామని క్యాప్స్ సంస్థ వ్యవస్థాపకురాలు విజయలక్ష్మి తెలిపారు. ఈ పోటీలో సుమారు 150 మంది పాల్గొని కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శించారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ రమణ మూర్తి, డాక్టర్ శ్రీధర్ బిత్ర, కె.వి.రమణరావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బల్ల శ్రీనివాస, ఎన్.ప్రసాద్, బి.ప్రమీలకుమారి, ఎం.రోజా, పి.మాధవి, వి.రోజా, శ్రీ వర్షిని పాల్గొన్నారు.


పోటీల విజేతలతో నిర్వాహకులు, అతిథులు

గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కి ఆదరణ

మహారాణిపేట : విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకున్న విద్యార్థుల కోసం ఐవీవై ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నోవాటెల్‌లో నిర్వహించిన గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కి మంచి ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ఐవీవై ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ హెడ్ బొంగరాల రామ్ కుమార్ మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించామన్నారు. యూకే, యూఎస్‌ఏ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జర్మనీ, ఐర్లాండ్, ఫ్రాన్స్ సహా మరిన్ని విదేశాల్లో ఉన్నత విద్య అవకాశాలపై ఆయా దేశాల విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొని విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారన్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కి నగరం నలుమూలల నుంచి 600 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.


గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు

గుర్తు తెలియని యువకుడి మృతి


యువకుడి మృతదేహం

సీతమ్మధార / బీచ్‌రోడ్డు : ఆశీలుమెట్ట దరి సీబీఎం కాంపౌండ్‌లోని టింపనీ స్కూల్ సమీపంలో ఓ యువకుడి మృతదేహం లభ్యమైందని పోలీసులకు సమాచారం అందింది. ఆ సమాచారం అందుకున్న త్రీటౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ కె.సురేష్ కుమార్, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుని వయసు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉంటుందని తెలిపారు. అంతకు మించి ఆధారాలు లభించలేదని, సంబంధీకులు 7995095321లో సంప్రదించాలని కోరారు. అనంతరం మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు.

ఉత్తమ ఉద్యోగికి అవార్డు


అవార్డు స్వీకరిస్తున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్

మద్దిలపాలెం: ఉత్తమ ఉద్యోగిగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ సీనియర్ అసిస్టెంట్ ఎస్.చంద్రశేఖర్ కలెక్టర్ చేతుల మీదుగా ఆదివారం అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా రాచపోలమాంబ పరస


విశేష అలంకరణలో రాచపోలమాంబ అమ్మవారు,

అల్లిపురం: జీవీఎంసీ 32వ వార్డులో వెలసిన శ్రీ రాచపోలమాంబ అమ్మవారి పరస ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేరెళ్లకోనేరు, ఏడుగుళ్ల స్లమ్, మార్కెట్ రోడ్డు, బంగారమ్మమెట్ట, కర్ణాలవీధి, పీలావారి వీధి, చలువ తోట, అల్లిపురం మెయిన్‌రోడ్డు, కుమ్మరవీధి, దేవాంగుల వీధి తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డ్యాన్స్ బేబీ డ్యాన్స్, ఆర్కెస్ట్రాతో సందడి వాతావరణం నెలకొంది.